సంపుటి :02 సంచిక :154 పేజీలు :04 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శుక్రవారం 08, ఆగస్టు 2025

## ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి

- భార్యాభర్తల కాల్స్ కూడా విన్నారు..
- మొదట ఫోన్ ట్యాప్ అయింది నా ఫోనే..
- ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావుకు ఉరిశిక్ష కూడా తక్కువే..
- అన్ని ఆధారాలు ఉండి ప్రభుత్వం ఏం చేస్తుంది?
- సిట్ విచారణకు ముందు మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్




02

## ఖోఖో క్రీడాకారుడు మృతి

అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు సారంగపాణి మృతి చెందారు. ఖిలావరంగల్ మధ్య కోటకు చెందిన సారంగపాణి జాతీయ స్థాయి ఖోఖో జట్టులో సభ్యుడిగా ఆడి భారతదేశానికి బంగారు బతకాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే 20 ఏళ్ల నుంచి అతనికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వలేదు. కులవృత్తి చేసుకొని జీవనం సాగించాడు. తనను ఆదుకోవాలని కోరుతూ ప్రజావాణిలో అనేకసార్లు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయింది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న సారంగపాణి శుక్రవారం మరణించారు. -అక్షరదర్బార్, వరంగల్






# గాల్లో దీపం.. ప్రజారోగ్యం

### మరిపెడలో ఆర్ఎంపీ తెలిసీ తెలియని చికిత్స

మహబూబాబాద్ జిల్లా మరిపెడలో అర్హతకు మించి రవి అనే వ్యక్తి ఆర్ఎంపీగా గతంలో వైద్యం చేసేవాడు. కొంతకాలం నుంచి అతడు వైద్యుడు అవతారం ఎత్తాడు. తన క్లినిక్‌లో బెడ్స్ , ఫర్నీచర్ ఏర్పాటు చేసి వైద్యం చేయడం ప్రారంభించాడు. అలా ఆ ప్రాంతంలో డాక్టర్‌లా చలామణి అవుతున్నాడు. అతడి ఆగడాలను గుర్తించిన మెడికల్ కౌన్సిల్ అధికారులు గతంలో నోటీసులు సైతం జారీ చేశారు. అయినప్పటికీ అతడిలో మార్పు రాలేదు. తాజాగా అతడి తెలియని వైద్యానికి మూడేళ్ల చిన్నారి బలైంది. తల్లిదండ్రులకు మాత్రం జీవితకాలం శోకమే మిగిలింది. ఇలాంటి నకలీ డాక్టర్లు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతిర ◌ో జూ ఏదో ఒకచోట పుట్టుకొస్తూనే ఉన్నారు. వైద్యారోగ్యశాఖ దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నారు. ఈ నకిలీ వైద్యానికి యంత్రాంగం సరైన విరుగుడు కనిపెట్టడకప◌ో వడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- మూడేళ్ల చిన్నారి మృతి.. తల్లిదండ్రులకు తీరని శోకం
- గతంలోనే ఆర్ఎంపీకి షోకాజ్ నోటీసులు
- వైద్యారోగ్యశాఖ చర్యలు తీసుకునే లోపే ప్రాణం బలి
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడాదిలో 120కి పైగా కేసులు
- తాజాగా భూపాలపల్లి జిల్లాలో మరో నాలుగైదు నమోదు

02

## తల్లీకూతుర్ల దారుణ హత్య

జఫర్ గడ్ మండలంలో ఘటన

02






## కొత్తగూడ ఏజెన్సీలో పులి సంచారం

ఆవుపై దాడి చేసిన ఘటన గుర్తింపు

03

## ప్రతి నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

03

- రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో మూడు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
- అన్ని పట్టణాల్లోని స్లమ్స్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే యోచనలో ప్రభుత్వం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- హనుమకొండ బాలసముద్రం అంబేద్కర్ నగర్ లోని 592 రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య, మేయర్, కలెక్టర్లు



# ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి

- భార్యాభర్తల కాల్స్ కూడా విన్నారు..
- మొదట ఫోన్ ట్యాప్ అయింది నా ఫోనే..
- ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావుకు ఉరిశిక్ష కూడా తక్కువే..
- అన్ని ఆధారాలు ఉండి ప్రభుత్వం ఏం చేస్తుంది?
- సిట్ విచారణకు ముందు మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్

అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ ఎస్ పాలనలో మొదటి ఫోన్ ట్యాప్ అయింది.. తనదేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో శుక్రవారం సిట్ విచారణకు ముందు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. నాటి సీఎం కేసీఆర్‌తో పాటు సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం రేవంత్ క్లీన్ చిట్ ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌కు ప్రత్యేక అధికారాలేమీ లేవని ఎద్దేవా చేశారు. సిట్ విచారణతో కేవలం కాలయాపన చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో మొదట ట్యాప్ ఫోన్ తనదేనని చెప్పుకొచ్చారు. తన కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. తన వద్ద ఉన్న ఆధారాలు, సమాచారాన్ని సిట్ అధికారులకు ఇచ్చానని స్పష్టం చేశారు. మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలే కానీ, తన వంటి ప్రజాప్రతినిధుల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏం వచ్చిందని నిలదీశారు. నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నాటి మంత్రి హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది తానేనని చెప్పుకొచ్చారు. కేసీఆర్ తన



కుమార్తె కవిత, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్నారు. వారిని కూడా సిట్ విచారణకు పిలవాలని డిమాండ్ చేశారు.

**- లిస్ట్‌లో ఎంతోమంది..**

నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా బీఆర్ఎస్ పెద్దలు ట్యాప్ చేశారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారన్నారు. ఈకేసులో ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెప్పాలంటే తనకే సిగ్గుగా ఉందని వ్యాఖ్యానించారు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే కూడ తక్కువేనని అభిప్రాయపడ్డారు. వారిద్దరి టార్చర్‌తో బీజేపీ కార్యకర్తలు, ఇతర పార్టీ నాయకులు క్షోభకు గురయ్యారని చెప్పారు. సిట్ అధికారులు నిజయితీపరులని కితాబునిచ్చారు. వారిపై తమకు అనుమానం లేదని తేల్చిచెప్పారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే తమ అనుమానమని వెల్లడించారు. బీఆర్ఎస్ నేతలు ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలున్నా కాలయాపన చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.



**మహబూబాబాద్ జిల్లా మరిపెడలో అర్హతకు మించి రవి అనే వ్యక్తి ఆర్ఎంపీగా గతంలో వైద్యం చేసేవాడు. కొంతకాలం నుంచి అతడు వైద్యుడు అవతారం ఎత్తాడు. తన క్లినిక్‌లో బెడ్స్ , ఫర్నీచర్ ఏర్పాటు చేసి వైద్యం చేయడం ప్రారంభించాడు. అలా ఆ ప్రాంతంలో డాక్టర్‌లా చలామణి అవుతున్నాడు. అతడి ఆగడాలను గుర్తించిన మెడికల్ కౌన్సిల్ అధికారులు గతంలో నోటీసులు సైతం జారీ చేశారు. అయినప్పటికీ అతడిలో మార్పు రాలేదు. తాజాగా అతడి తెలియని వైద్యానికి మూడేళ్ల చిన్నారి బలైంది. తల్లిదండ్రులకు మాత్రం జీవితకాలం శోకమే మిగిలింది. ఇలాంటి నకిలీ డాక్టర్లు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతిరోజూ ఏదో ఒకచోట పుట్టుకొస్తూనే ఉన్నారు. వైద్యారోగ్యశాఖ దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నారు. ఈ నకిలీ వైద్యానికి యంత్రాంగం సరైన విరుగుడు కనిపెట్టడకపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

**- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి**




# గాల్లో దీపం.. ప్రజారోగ్యం

- మూడేళ్ల చిన్నారి మృతి.. తల్లిదండ్రులకు తీరని శోకం
- గతంలోనే ఆర్ఎంపీకి షోకాజ్ నోటీసులు
- వైద్యారోగ్యశాఖ చర్యలు తీసుకునే లోపే ప్రాణం బలి
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడాదిలో 120కి పైగా కేసులు
- తాజాగా భూపాలపల్లి జిల్లాలో మరో నాలుగైదు నమోదు

## మరిపెడలో ఆర్ఎంపీ మరిపెడలో ఆర్ఎంపీ తెలిసీ తెలియని చికిత్స

**టాబ్లెట్లు మింగిన చిన్నారికి ..**

మహబూబాబాద్ జిల్లా ఉల్లేపల్లి గ్రామానికి చెందిన మూడేళ్ల చిన్నారి ఇటీవల ఇంట్లో పొరపాటున టాబ్లెట్లు మింగింది. దీంతో తల్లిదండ్రులు చిన్నారిని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని రవి క్లినిక్‌కు తీసుకెళ్లారు. 'ఏం ఫర్వాలేదు.. పాపకు ఏం కాదు' అంటూ రవి చికిత్స చేసి ఇంటికి పంపించాడు. ఇదేరోజు రాత్రి చిన్నారి పరిస్థితి విషమించింది. రవి మళ్లీ చిన్నారిని పరీక్షిస్తున్నట్లు బిల్డప్ ఇచ్చి, తర్వాత తానేం చేయలేక చిన్నారిని వెంటనే ఖమ్మం తరలించాలని సూచించాడు. తల్లిదండ్రులు పాపను ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పాప మృతి చెందింది. కూతురు మరణాన్ని జీర్ణించుకోలేక తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

**గతంలో రవికి షోకాజ్‌లు..**

ఈ రవి క్లినిక్‌పై గతంలోనే జిల్లా వైద్యాధికారి షోకాజ్ జారీ చేశారు. టీజీఎంసీ కూడా మరోసారి హెచ్చరించింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆరు నెలలుగా కేసు నమోదు జాప్యం, సీజ్ చేయకపోవడం పై అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిడి కారణంగా చర్యలు నిలిచిపోయాయి. రవి ఈ క్రమంలోనే పాపకు తెలిసీ తెలియని వైద్యం చేశాడు. ఆమె ప్రాణం పోయేలా చేశాడు. దీంతో పాప తల్లిదండ్రులు ఆగ్రహంతో క్లినిక్ ఎదుట ధర్నాకు దిగారు. కుటుంబ సభ్యులకు పోలీసులు నచ్చజెప్పి వెళ్లగొట్టారు. ఇలా అర్హత లేని నకిలీ వైద్యులు తమ పరిధికి మించి వైద్యం చేసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతల్లో వైద్యం పేరుతో 70 శాతం అర్హత లేని నకిలీ వైద్యులే చేస్తున్నారు. ఎవరైనా నకిలీ వైద్యులుగా ప్రజలకు వైద్యం అందిస్తున్నట్లు యంత్రాంగం గుర్తిస్తే, వారికి న్యాయస్థానం ఏడాది పాటు జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. నకిలీ వైద్యులు ఇప్పటికైనా తమ తెలిసీ తెలియని వైద్యాన్ని ఆపాలని వైద్యారోగ్యశాఖ, మెడికల్ కౌన్సిల్ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు.

**- మూడు పట్టణాల్లో..**

హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణ ప్రాంతాల్లో నకిలీ వైద్యులు రాజ్యమేలుతున్నారు. ఇంటర్ ఫెయిల్ అయిన వారు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. జనాలకు లేనిపోని వైద్యం అందించి డబ్బులు దండుకుంటున్నారు. మూడు పట్టణాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే పదుల సంఖ్యలో నకిలీ వైద్యులపై కేసులు నమోదయ్యాయి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ వీ నరేశ్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర మెడికల్ ప్రాక్టీషనర్స్, పారామెడికల్ రిజిస్ట్రార్ డాక్టర్ డీ లాలయ్య కుమార్, చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్, సిబ్బంది చేస్తున్న దాడుల్లో ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దాడుల్లో సరైన అర్హతలు, లైసెన్స్‌లు లేకుండా కొందరు వైద్యం చేస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్క ఏడాదిలో 120 మందికి పైగా నకిలీ వైద్యులపై కేసులు నమోదు కావడం గమనార్హం. తాజాగా భూపాలపల్లి జిల్లాలో మరో నలుగురు వైద్యులను యంత్రాంగం గుర్తించింది. వీరిపై పోలీసులు కేసులు నమోదు చేయాల్సి ఉన్నది.

**ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్సే చేయాలి..**

జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్ఎంపీ) అంటే ఎంబీబీఎస్ చేసిన వారై ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స అందించేవారిని 'రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు' అంటారు. వీరు గాయాలకు కట్టు కట్టడం, రక్తపోటు, జ్వరం చూడటం, పారాసిటమాల్ మాత్రలు ఇవ్వడం వరకే పరిమితం కావాలి. మందుల చీటీ రాయడం, ఇంజక్షన్లు, వివిధ రకాల చికిత్సలు అందించడం, ఇష్టారీతిన మాత్రలు ఇవ్వడం, సెలైన్ పెట్టడం, శస్త్రచికిత్సలు లాంటివి చేయకూడదు. కానీ చాలాచోట్ల వీరు క్లినిక్‌లు నడుపుతూ అన్ని రకాల వైద్యచికిత్స చేస్తున్నారు. ప్రస్తుతం నకిలీ వైద్యులు రోగులకు ఇష్టారీతిన యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నారు. అధిక డోసు యాంటీ బయాటిక్స్ ఇస్తుండటం వల్ల ప్రజల్లో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) పెరిగిపోతోంది. అంటే ఇలాంటి వ్యక్తులకు భవిష్యత్తులో ఎంత హైడోసు యాంటీ బయాటిక్స్ ఇచ్చినా పనిచేయవు. వారి శరీరంలోని బ్యాక్టీరియాకు మందులను తట్టుకునే శక్తి పెరిగి.. వ్యాధులు నయం కావు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌లోని పెద్దాసుపత్రులకు చికిత్సకు వస్తున్న చాలామందిలో ఏఎంఆర్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టుబడితే శిక్ష.. భారీగా జరిమానా..**

అనుమతి లేని సర్టిఫికెట్ కోర్సులతో హాస్పిటల్ నిర్వహిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంటర్ ఫెయిల్ అయి కొందరు వైద్యులుగా చలామణి అవుతూ వైద్యం చేయడాన్ని గుర్తిస్తున్నాం. మరికొందరు ఏ పెద్ద డాక్టర్ వద్దయినా కాంపౌండర్‌గా పనిచేసి, ఆ తర్వాత ఆర్ఎంపీ అవతారమెత్తి.. తమకు తెలిసిన వైద్యాన్నే ప్రజలకు చేస్తున్నారు. అర్హత లేకుండా డాక్టర్లమంటూ ప్రజలను మోసం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయిస్తున్నాం. వారికి కఠిన శిక్షలు పడేలా చేస్తాం. కోర్టులు నిందితులకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తాయి.

**- నరేశ్‌కుమార్, టీజీఎంసీ చైర్మన్**


# తల్లీకూతుర్ల దారుణ హత్య

## జఫర్ గడ్ మండలంలో ఘటన

అక్షరదర్బార్, జఫర్ గడ్: జనగామ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. జఫర్ గడ్ మండలం తమ్మడపల్లి(ఐ) గ్రామంలో తల్లి, కూతుర్లు దారుణ హత్యకు గురైన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం గాలి రాణమ్మ (50), తుమ్మ అన్నమ్మ (90) తల్లి కూతుర్లు. వ్యవసాయ పనులు చేసుకుంటూ గ్రామానికి దూరంగా ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్నారు. మృతురాలు భర్త జార్జి రెడ్డి కొన్ని సంవత్సరాల క్రితం మరణించాడు. ఆమెకి కూతురు కవిత ఉంది. పెళ్ళి అయ్యి కుటుంబంతో విజయవాడ దగ్గర ఉంటోంది. రోజు లాగే శుక్రవారం ఉదయం 7 గంటలకు వీరి ఇంట్లో పని చేసే పనిమనిషి కూతురు ఇల్లందుల జెన్నిక తలుపులు తెరవగానే అన్నమ్మ మంచంపై రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. అన్నమ్మ కూతురు రాణి కోసం వెతకగా ఇంటి ముందు వేప చెట్టు కింద పరుద కప్పి ఉండడంతో పరుదతీసి చూసేసరికి తలపై బలమైన గాయాలతో రక్తపు మరకలతో చనిపోయి ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి డాగ్ స్క్వాడ్ , క్లోస్ టీంల సాయంతో ఆధారాలు సేకరించారు. మృతురాలు రాణి కూతురు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దేవరుప్పుల మండలం నీరుమాల గ్రామంలో అన్నమ్మ కుటుంబానికి ఇచ్చిన రెండు ఎకరాల వ్యవసాయ భూమి తగదా వీరి హత్యకు కారణమై ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.


**ఘటనాస్థలిని సందర్శించిన ఏసీపీ**

జఫర్గడ్ మండలం తమ్మడపల్లి(ఐ)లో జరిగిన తల్లి, కూతుర్ల హత్య జరిగిన స్థలాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, ఇన్ స్పెక్టర్ శ్రీనివాస రావు, జఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్ సందర్శించి దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు.



# మెడికల్ కళాశాలల నిధులపై ఎంపీ కడియం కావ్య ప్రశ్న

### గ్రామీణ ప్రాంతాలకు మరింత నిధులు కావాలి



అక్షర దర్బార్, హనుమకొండ : తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య విద్య, ఆరోగ్య సదుపాయాల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం మరింత నిధులు కేటాయించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. గ్రామీణ మెడికల్ కళాశాలల్లో డాక్టర్లు, సిబ్బంది, అధ్యాపకుల నియామకాలు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, వైద్య పరికరాలు వంటి అంశాలపై ఆమె వివరణ కోరారు. కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానమిస్తూ, కొత్త మెడికల్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల హాజరును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. 2024-25లో ఎన్‌హెచ్ఎం కింద తెలంగాణకు రూ. 67.16 కోట్లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ కింద రూ. 208.82 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే, తెలంగాణలోని 9 మెడికల్ కళాశాలలకు 511 పీజీ సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్‌కు 92 సీట్లకు గాను రెండు దశల్లో రూ. 9.62 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. గ్రామీణ మెడికల్ కళాశాలల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని, మరిన్ని ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ కావ్య విజ్ఞప్తి చేశారు.

# పైడిపెల్లి గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నాగుల కిరణ్



అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం పైడిపల్లి గ్రామంలో శుక్రవారం రోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు నాగుల కిరణ్, ఉపాధ్యక్షులు మునిగంటి సుమన్, కార్యదర్శి ఆడికిల రాజేందర్, కోశాధికారి దోమల కుమార్, నాగుల మొగిలి రజినీకాంత్ ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం వచ్చేంతవరకు బీసీలంతా ఐక్యంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేసేంతవరకు ప్రతి బీసీ బిడ్డ ఒక సైనికుడిలా పని చేయాలని మనమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.





# కొత్తగూడ ఏజెన్సీలో పులి సంచారం

### ఆవుపై దాడి చేసిన ఘటన గుర్తింపు

అక్షరదర్బార్, కొత్తగూడ: మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ అడవిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. వారం రోజుల క్రితం కొత్తగూడ ఏజెన్సీలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో ఆవును చంపినట్లు గుర్తించారు. దీనితో ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులుల సంచారం ఘటన కలకలం రేపుతోంది. ఆవు చనిపోయిన ఘటనస్థలికి చేరుకున్న ఫారెస్ట్, వెటర్నరీ శాఖల అధికారులు పంచనామా నిర్వహించారు. పాదముద్రల ఆధారంగా పెద్దపులి ఆవు చంపిన ప్రదేశంలో సంచరించినట్లు నిర్ధారించారు. ఇదే ప్రాంతంలో మరో పులి పాద ముద్రలు గుర్తించినట్లు తెలుస్తోంది. పులుల జాడ కనిపించిన ప్రదేశంలో వాటి సంచారాన్ని గుర్తించేందుకు అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని రాంపూర్, కోనాపూర్, ఓటాయి, కర్ణగండి గ్రామాలకు చెందిన వారు అడవుల్లోకి వెళ్ళవద్దని, ప్రజలు, పశువుల కాపర్లు రాత్రిపూట అడవిలోకి వెళ్లకూడదని శుక్రవారం కొత్తగూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వజహత్ అన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- హనుమకొండలో 592 డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ





అక్షరదర్బార్, హనుమకొండ : రాష్ట్రంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్‌నగర్‌లో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇళ్లను ఆయన ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం ప్రజాధనాన్ని ఖర్చు చేసినా పేదల కలను నెరవేర్చలేదని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. కట్టి ఆరు సంవత్సరాలైనా గత పాలకులు ఇవ్వని ఇళ్లను తమ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. అన్ని పట్టణాల్లోని మురికివాడల్లో (స్లమ్స్‌లో) ఉన్న పేదలకు కూడా ఇళ్లు కట్టించే యోచనలో ప్రభుత్వం ఉందని, అర్హుల జాబితాను కలెక్టర్ రూపొందిస్తే అదనంగా ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని, రానున్న మూడేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పొంగులేటి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డా. సత్య శారద తదితరులు పాల్గొన్నారు. తమకు ఇళ్లు కేటాయించినందుకు లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

అక్షరదర్బార్, హనుమకొండ: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హన్మకొండ జిల్లా అధ్యక్షుడు, సాక్షి దినపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్, సీనియర్ పాత్రికేయుడు గడ్డం రాజిరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆయనను శాలువాతో సత్కరించి శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ వర్థెల్లి లింగయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, జర్నలిస్టులు తోట సుధాకర్, సాయిరాం, బొడిగె శ్రీను, నరేష్, పొడిచెట్టి విష్ణువర్ధన్, రవీందర్, రాజ్ కుమార్, పొగాకుల అశోక్, ప్రశాంత్, నాగరాజు, ప్రశాంత్, సోమనర్సయ్య, భరత్, రాకేష్ పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కఠిన చర్యలు

### డీఎస్పీ తిరుపతిరావు

అక్షర దర్బార్/కేసముద్రం : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు హెచ్చరించారు. శుక్రవారం కేసముద్రం పట్టణంలోని గిర్ని తండాలో రూరల్ సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కార్డెన్ సెర్చ్ (తనిఖీ) నిర్వహించారు. ఈ తనిఖీలో పత్రాలు లేని 40 వాహనాలు, రెండు క్వింటాళ్ల నల్లబెల్లం, వెయ్యి లీటర్ల బెల్లం పానకం, 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఎక్సైజ్ ఎస్సైలు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎవ్రీ ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్

- జిల్లాలో నూతన కార్యక్రమానికి శ్రీకారం
- పిల్లలతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో



- అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికి శాల గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్. ఘటనతో.. జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల అధికారి ప్రతి వారం హాస్టల్ ను తనిఖీ చేయాలనే సదుద్దేశంతో రాబోవు కాలంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి జిల్లా వ్యాప్తంగా.. "ఎవ్రీ ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్" ప్రతి "శుక్రవారం పిల్లలతో భోజనం"అనే వినూత్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శ్రీకారం చుట్టారు ఇకనుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో ప్రతి స్థాయి అధికారి ప్రతి వారం సాంఘిక సంక్షేమ హాస్టల్లో పాటు బాల బాలికల గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని పిల్లలతో కలిసి ప్రతి శుక్రవారం భోజనం చేయాలని ఆదేశాలు జారి చేశారు ఇందులో భాగంగా మొగుళ్ళపల్లి లోని మహాత్మ జ్యోతి బాపూలే సంక్షేమ పాఠశాల సందర్శించి భోజనం క్వాలిటీని స్టోర్ రూమ్ టాయిలెట్స్ వంటగదిని తరగతి గదులను ఆర్వో ప్లాంట్ ను ఎంపీడీవో జి సురేందర్ గౌడ్ శుక్రవారం తనిఖీ నిర్వహించడం జరిగింది హాస్టల్లో పిల్లలకు ఏవైనా సమస్యలు ఏర్పడినట్లయితే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడానికి కంప్లైంట్ బాక్స్ ను కూడా ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో జి సురేందర్ గౌడ్ విలేకరులకు తెలిపారు.

# ‘గీతాంజలి’ చైర్మన్ దంపతులకు సన్మానం



అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేటలోని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు, జయశ్రీ దంపతులను శుక్రవారం గీతాంజలి డిజీ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్య, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న సుబ్బారావుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. నాణ్యమైన విద్యను అందిస్తూ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందుకు ఆయనను ప్రశంసించారు.

# ఇసుక లారీల దుమ్ముపై సీపీఎం వినతి

అక్షర్ దర్బార్ (నూగురు) వెంకటాపురం, ఆగస్టు 8: వెంకటాపురం మండలంలో ఇసుక లారీల వల్ల లేస్తున్న దుమ్ము, ధూళి నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఎం శ్రేణులు తహసిల్దార్‌ను కోరారు. దుమ్ముతో ప్రజలు, వ్యాపారస్తులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ చేయూత

అక్షర దర్బార్ (నూగురు) వెంకటాపురం, ఆగస్టు 8: ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలోని 12 గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల 400 మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థులకు ఇలాంటి సహాయం అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పి. సూర్యనారాయణ ప్రశంసించారు.




# గీతాంజలి డిజీ హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు



అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేటలోని గీతాంజలి డిజీ హైస్కూల్‌లో శుక్రవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాఖీ పండుగ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధం, రక్షణకు ప్రతీక అని వివరించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915